

తనిఖీల్లో నగదు పట్టివేత

ఏలూరు జిల్లాలో ఎన్నికల అధికారులు మంగళవారం ఉంగుటూరు, బువ్వనపల్లిలో నిర్వహించిన తనిఖీల్లో రూ.2.58 లక్షల నగదు పట్టుబడింది. 8లో ▸



పకడ్బందీగా ఏర్పాట్లు

సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి తెలిపారు. 8లో ▸



రంజాన్ వేళలు

	ఇఫ్తార్ బుధవారం (సాయంత్రం)	సహరి గురువారం (ఉదయం)
ఏలూరు	6.25	4.40
భీమవరం	6.22	4.43

న్యూస్‌రీల్

గోపాల్ యాదవ్ చేరిక పట్ల హర్షం



విజయవాడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, కారుమూరి సునీల్ కుమార్

దెందులూరు: చంద్రబాబునాయుడు బీసీలను అవసరానికి వాడుకుని వంచించారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. మంగళవారం విజయవాడలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ బీసీ నేత గోరుముచ్చు గోపాల్ యాదవ్‌ను అభినందించారు. ఆయన చేరిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. గోపాలయాదవ్ విద్యావేత్త అని సింగపూర్, మలేషియాల్లో స్థిరపడిన ఆయనతో ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా చంద్రబాబునాయుడు కొద్ది నెలలు సేవలు చేయించుకున్నారన్నారు. లోకేష్ పాదయాత్రకు సైతం ఆయన్ని వాడుకుని అన్యాయం చేశారన్నారు. బీసీలను ఆది నుంచి చంద్రబాబు అవసరానికి వాడుకుని వదిలేసే మనస్తత్వం ఉన్న వ్యక్తి అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరిన గోరుముచ్చు గోపాల్‌యాదవ్‌కు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ మాట్లాడుతూ గోపాల్‌యాదవ్ వైఎస్సార్‌సీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నా ఎస్సీ, నా ఎస్టీ, నా మైనార్టీలు, నా బీసీలు అంటుంటే చంద్రబాబు వదిలేయడం సరికాదన్నారు. మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ గోపాల్ యాదవ్‌ను అభినందించారు.

తనిఖీలు ముమ్మరం చేయాలి



కృష్ణారావుపాలెం చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలు పరిశీలిస్తున్న ఆర్డీవో

చాట్రాయి: రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాలని నూజివీడు ఆర్డీవో భవానీ శంకరి తెలిపారు. మంగళవారం మండలంలోని కృష్ణారావుపాలెం, పర్వతపురం గ్రామాల సరిహద్దు చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల వేళ డబ్బు, మద్యం తరలింపులు జరుగుతుంటాయని ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. ఇంకా ఏ ఏ మార్గాల ద్వారా రాకపోకలు జరుగుతున్నాయో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నూజివీడు డీఎస్పీ లక్ష్మయ్య, తహసీల్దార్ మహ్మద్ మసూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు 26,542 మంది హాజరు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఆరో రోజు మంగళవారం జీవ శాస్త్రం పరీక్షకు మొత్తం 24,131 మంది రెగ్యులర్ విద్యార్థులకు 23,434 మంది హాజరయ్యారు. 697 మంది గైర్హాజరయ్యారు. ఒకసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు 5285 మందికి 3108 మంది హాజరు కాగా 2177 మంది గైర్హాజరయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 40 పరీక్షా కేంద్రాలను, జిల్లా స్థాయి పరిశీలకులు 6 కేంద్రాలను, జిల్లా విద్యాశాఖాధికారి 4 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ 3 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులూ నమోదు కాలేదని విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం తెలిపారు.

ముగిసిన దూరవిద్య పది, ఇంటర్ పరీక్షలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో దూరవిద్యా విధానంలో నిర్వహిస్తున్న పదో తరగతి, ఇంటర్ కోర్సులకు సంబంధించిన పబ్లిక్ పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. జిల్లాలోని 7 కేంద్రాల్లో నిర్వహించిన పదో తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షకు 626 మందికి 524 మంది హాజరు కాగా 102 మంది గైర్హాజరయ్యారు. 9 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన ఇంటర్ రసాయన శాస్త్ర పరీక్షకు 531 మందికి 486 మంది హాజరు కాగా 45 మంది గైర్హాజరయ్యారు. ఆర్థిక శాస్త్రం పరీక్షకు 747 మందికి 662 మంది హాజరు కాగా 85 మంది గైర్హాజరయ్యారు. జిల్లా స్థాయి పరిశీలకులు, 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ కమిటీ సభ్యులు పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం తెలిపారు.

వంతులవారీ.. ఏపుగా వరి



వీరవాసరం మండలం తోకలపూడిలో కోతకు సిద్ధమవుతున్న దాళ్వా పంట

భీమవరం: జిల్లాలోని దాళ్వా సాగుకు వంతులవారీగా సాగునీటి సరఫరా రైతులకు వరంగా మారింది. గతంలో ఎన్నడూలేని విధంగా వరి ఏపుగా పెరగడంతో పాలు పెద్దగా చీడపీడలు ఆశించకపోవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 20 మండలాల్లో దాదాపు 2.20 లక్షల ఎకరాల్లో దాళ్వా నాట్లు వేయగా తాడేపల్లిగూడెం, పెంటపాడు, వీరవాసరం తదితర మండలాల్లో ముందుగా నాట్లు వేసిన ప్రాంతాల్లో పంట కోతకు సిద్ధమవుతోంది. భీమవరం, ఆకివీడు, పాలకొల్లు, పెనుగొండ, నరసాపురం వ్యవసాయ సబ్ డివిజన్ల పరిధిలోని వరి పంట పాలుపోసుకునే దశలో, మరికొన్ని చోట్ల ఈనిక దశలో ఉన్నాయి.

వంతులవారీ విధానంతో మేలు

దాళ్వా నాట్లు ప్రారంభమైన తరువాత కొన్నిచోట్ల కాలువ శివారు భూములకు నీటి ఎద్దడి ఏర్పడింది. దీంతో వ్యవసాయ, నీటిపారుదల శాఖాధికారులు సాగునీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వంతులవారీ విధానం అమలుచేయడంతో రైతులు నీటి ఎద్దడిని ఎదుర్కొని ఊపిరి పోసుకున్నారు. వంతుల వారీ విధానం కారణంగా పైరుకు అవసరమైన మేరకు మాత్రమే నీటిని అందించడంతో పైరు ఎక్కువగా పిలకలు తొడిగి మంచి దిగుబడి వస్తుంది. దీనికితోడు ఎలుకల బెడద, క్రిమికీటకాలు అంతగా లేకపోవడంతో పెట్టుబడుల ఖర్చు తగ్గాయి.

ఈనిక దశలో నీరు తప్పనిసరి :

వరిపైరుకు వంతులవారీ విధానం కారణంగా నీరు సక్రమంగా అందడంతో పైరు సక్రమంగా పెరిగి చేనంతా ఒకేసారి ఈనిక పూర్తిచేసుకుంటోంది. దీని వల్ల గింజల్లో తప్పలు తగ్గి దిగుబడి పెరుగుతుంది. పైరు ఈనిక దశలో చేలలో నీరు తప్పనిసరిగా ఉండేలా రైతులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖాధికారులు చెబుతున్నారు. ఈనిక దశలో సమృద్ధిగా నీరు ఉండేలా చూసుకోవాలంటున్నారు. అంతేగాకుండా చిరుపొట్టదశలో పైరుకు తప్పనిసరిగా ఎకరాకు 20 కిలోల పొటాష్, 15 కిలోల యూరియా వేసుకోవాలని అధికారులు చెబుతున్నారు. పొటాష్ వాడకం వల్ల గింజలు గట్టిగా, నాణ్యంగా ఉండడమే గాక వరి ఆకులు గరుకుగా మారడంతో కాండం తొలుచుపురుగు, సుడిదోమ వంటి తెగుళ్లు ఆశించవని చెబుతున్నారు.

సమన్వయంతో పనిచేయాలి



జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ఈనిక పూర్తికాగా కొన్నిచోట్ల ఈనిక, పొట్టదశలో ఉంది. వాతావరణం అనుకూలంగా ఉండడంతో వరి ఏపుగా పెరిగి పంట ఆశాజనకంగా ఉండే అవకాశముంది. ఈనిక దశలో రైతులకు నీటి ఎద్దడి లేకుండా నీటి పారుదలశాఖాధికారులతో సమన్వయంతో పనిచేయాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించాం.

– జెడ్.వెంకటేశ్వరరావు,
జిల్లా వ్యవసాయ శాఖాధికారి, భీమవరం

పచ్చమూకలకు ప్రజలే గుణపాఠం చెబుతారు



పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్యే

గణపవరం: ప్రతి కుటుంబానికి ఆప్తబంధువుల్లా మారిన వలంటీర్లపై విషం చిమ్ముతున్న పచ్చమూకలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ నేత బొజ్జల సుధీర్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వలంటీర్లను టెర్రరిస్టులుగా పోల్చడానికి ఆయనకు నోరెలావచ్చిందని ప్రశ్నించారు. కరోనా కాలంలో ఆయన కుటుంబానికి వలంటీర్లు ప్రాణాలకు తెగించి అందించిన సేవలు గుర్తుకురాలేదా? అని ప్రశ్నించారు. వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తానని, వారికి వేతనాలు పెంచుతానని ఒకవైపు చంద్రబాబు ప్రకటనలు చేస్తుంటే ఆ పార్టీ నాయకులు, దత్తపుత్రుడు, పచ్చమీడియా మాత్రం దేశద్రోహులుగా ప్రచారం చేయడం వారి నిజస్వరూపాన్ని తెలియజేస్తుందన్నారు. పింఛన్లు, ఇతర ప్రభుత్వ సంక్షేమపథకాలను అందిస్తున్న వలంటీర్లు నిజమైన సేవకులని కొనియాడారు. చంద్రబాబుకు దమ్ముంటే వలంటీర్ వ్యవస్థను రద్దు చేసి, జన్మభూమి కమిటీలను తీసుకు వస్తానని బహిరంగంగా ప్రకటించాలని సవాల్ చేశారు.

బాబు వస్తే సంక్షేమానికి తూట్లు

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



భీమడోలు నాచేటిగుంటలో ఇంటింటికీ జరిగిన లబ్ధిని చెబుతున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: రాష్ట్రంలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి మేలు చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మన ఊరికి మన వాసన్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం భీమడోలు పంచాయతీ పరిధిలోని నాచేటిగుంట, అరుంధతీ కాలనీ, ఆర్జావారిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయనకు మహిళలు హారతుల పట్టి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఇంటింటికీ జరిగిన లబ్ధిని వారికి వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకుని.. పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చి ప్రతి పేద గుండెకు అసరా కల్పించాలన్నారు. జగనన్నను ఓడించేందుకు ప్రతి పక్షాలన్నీ ఒక కూటమిగా ఏర్పడ్డాయని, ప్రజల దీవెనలు జగనన్నకు మెండుగా ఉన్నాయని, ఆ కూటమిని ప్రజలు ఘోరంగా ఓడిస్తారన్నారు. ప్రతి పక్షాల తప్పుడు హామీలను నమ్మవద్దని, గతంలో చంద్రబాబు 600 హామీలను ఇచ్చి చెత్త కుండీలో పడవేసి ప్రజలందరిని మోసం చేసారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని కరోనా ఎదురైనా నెరవేర్చారన్నారు. చంద్రబాబు వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోవడం ఖాయమన్నారు. రాష్ట్రంలో పేదలు, పెత్తందారుల మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని, పేదల పక్షాన ఉన్న జగనన్నను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు మామిళ్లపల్లి జయప్రకాష్, సర్పంచ్ పాము సునీత, ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఆర్‌బీకేల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, ఉపసర్పంచ్ ఇనపాల సాయి, జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ, ఎంపీటీసీలు ఇంజేటి జూనియర్, ఆల్తి గోపి, మండల యూత్ అధ్యక్షుడు మద్దుల రాజా, చైతన్య యువ జన సంఘం అధ్యక్షుడు పాము మాన్‌సింగ్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ ఆల్తి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దాల అప్పారావు, రామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో జీవితాల్లో వెలుగులు

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



ఈదర, శోభనపురం ప్రచారంలో మేకా ప్రతాప్ అప్పారావు, మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య

ఆగిరిపల్లి: రాష్ట్రంలో ప్రజల సంక్షేమ కోరుకునే ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ఆయనకు అండగా నిలవాలని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మంగళవారం రాత్రి ఈదర, శోభనాపురంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతాప్ అప్పారావుతో పాటు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామ కోటయ్య ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాల పథకాలతో లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. చంద్రబాబు 14 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలకు ఏనాడు ఒక మంచి చేయలేదన్నారు. ఈదర గ్రామంలోనే రూ.55 కోట్లతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. పెనమలూరులో టికెట్ ఇచ్చేందుకు పనికిరాని వ్యక్తి నూజివీడు నియోజవర్గ ప్రజలకు ఎలా పనికి వస్తాడో ప్రజలు ఆలోచించాలన్నారు. చిన్నం రామకోటయ్య మాట్లాడుతూ నూజివీడులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేద్దామని భావించానని, పేద ప్రజలలో జగన్‌మోహన్ రెడ్డికి ఆదరణ చూసి వైఎస్సార్‌సీపీకి మద్దతు పలికామన్నారు. ఎంపీపీ గోళ్ళ అనూష, పీఏసీఎస్ అధ్యక్షుడు దన్నపనేని వేణు, వైఎస్‌ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు పల్లగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, సత్యంబాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు సుజనా కుమారి, పెరికి కార్పొరేషన్ డైరెక్టర్ అత్తి పార్వతి పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఏలూరు(మెట్రో): ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా పటిష్టమైన ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం వేసవిలో తాగునీటి ఎద్దడిపై కలెక్టర్ సమీక్షించారు. తాగునీటి చెరువులన్నిటినీ పూర్తి స్థాయిలో నింపుకోవాలని, శివారు గ్రామాల చెరువులకు నీరు అందేలా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మెట్ట మండలాల్లో బోర్లన్నీ పనిచేసేలా చూడాలని, మరమ్మతులు ఉన్నవాటికి వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఆర్‌ఓ మినరల్ వాటర్ యూనిట్లు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. తాగునీటి సమస్య అధికారుల దృష్టికి వస్తే, యుద్ధప్రాతిపదికన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాల్వలలో గుర్రపుడెక్క, తదితర పూడికతీత సమయంలో ఎట్టి పరిస్థితులలో రసాయనాలు వినియోగించకుండా చూడాలని కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. కృష్ణా డెల్టా పరిధిలోని ఇరిగేషన్ కెనాల్స్‌లో రసాయనాలు వినియోగించినట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

పేదల పక్షాన సీఎం వైఎస్ జగన్

ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: రాష్ట్రంలో పెత్తందారులు ఒక్కటైతే పేదల పక్షాన నిలబడి సంక్షేమ పథకాలను అందించిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే అని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. ప్రజా ఆశీర్వాదయాత్రలో భాగంగా ఆవకూరు, కొచ్చర్ల గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహాలకు నివాళి అర్పించారు. యువకుల బైక్ ర్యాలీ, తీన్మార్ డప్పులు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సీఎం జగన్ సముచిత స్థానం కల్పించారన్నారు. నియోజకవర్గంలో 29 రోజుల ప్రజా ఆశీర్వాద యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు తిరుమాని రమేష్, ఏఎంసి చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, బీసీ నాయకులు ముంగర నరసింహారావు, సర్పంచ్ నరహరిశెట్టి నరసయ్య, ఎంపీటీసీ నరహరిశెట్టి జయలక్ష్మీ, కొచ్చెర్ల సర్పంచ్ ఆలా రాము, మాజీ ఏఎంసి చైర్మన్ అయినాల బ్రహ్మాజీ, పిఏసియస్ అధ్యక్షులు అంకెం నరసయ్య, తిరుమాని గణపతి, భూపతి సత్యానందం తదిరులు పాల్గొన్నారు.



ఆవకూరులో ప్రజా ఆశీర్వాద యాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్



తాడువాయిలో ప్రచారం చేస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజు

జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవాలి

జంగారెడ్డిగూడెం రూరల్: సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లిన జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం జొన్నవారిగూడెం, తాడువాయి గ్రామాల్లో మంగళవారం విజయరాజు పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. స్థానిక ప్రజలు విజయరాజుకి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. విజయరాజు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను చేరువ చేశారన్నారు. సంక్షేమ పథకాలతో పేదల ఇబ్బందులు తొలగిపోతున్నాయన్నారు. రాష్ట్రాన్ని సంక్షేమ పాలన దిశగా తీసుకెళ్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజా బలమే వైఎస్సార్‌సీపీ వెన్నుదన్ను అని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, సర్పంచ్ యరమాల సత్యవతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు, ఎంపీటీసీ పాడపాటి నంది, వైస్ ఎంపీపీ నరెడ్ల బుచ్చిబాబు, పార్టీ నాయకులు పల్లా గంగాధరరావు, కనికళ్ల ప్రసాద్ బాబు, సత్రం ప్రసాద్, ముప్పిడి శ్రీనివాసరావు, గూడపాటి రాధాకృష్ణ, చనమాల రాజేష్, మల్నీడి బాబి, చిప్పాడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జ్యూట్‌మిల్లు కార్మికులకు ఓటింగ్‌పై అవగాహన



జ్యూట్ మిల్లు వద్ద ప్రతిజ్ఞ చేయిస్తున్న డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్

ఏలూరు (టూటౌన్)/ఏలూరు(మెట్రో): రాబోయే ఎన్నికల్లో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా స్వీప్ నోడల్ అధికారి, డీపీఓ శ్రీనివాస్ విశ్వనాథ్ తెలిపారు. స్థానిక కొత్తూరు జ్యూట్ మిల్ కార్మికులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. బలమైన ప్రజాస్వామ్యం కోసం అర్హులైన వారు ఓటు హక్కు వినియోగించుకునేలా జిల్లా వ్యాప్తంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. దీనిలో భాగంగా జిల్లాలో ఉన్న కర్మాగారాలలో పనిచేస్తున్న కార్మికులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు ఎథికల్ ఓటింగుపై ప్రచారం చేస్తున్నామన్నారు. జిల్లాలో సుమారు 400 స్థలాల్లో 30 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కార్మిక ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా వివిధ రూపాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం తమ కార్మికులు పోలింగ్‌లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వాల నుంచి వివిధ సేవలు హక్కుగా ఎలా కోరుకుంటామో అలాగే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవడం సామాజిక బాధ్యతగా గుర్తెరగాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉంటే సీవిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించామన్నారు. కార్మికులతో ఓటు హక్కు వినియోగంపై డీపీఓ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పెదపాడు ఎంపీడీఓ తేజరతన్, తహసీల్దార్ వి.భావన్నారాయణ, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆర్.త్రినాథరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎ.శ్రీనివాస్, లేబర్ ఆఫీసర్ జె.గోపాలకృష్ణ, జ్యూట్‌మిల్లు హెచ్‌ఆర్ మేనేజర్ సురేష్, విస్తరణ అధికారి సూర్యకుమార్ కార్మికులు పాల్గొన్నారు.

27 నుంచి బోటనీ, జువాలజీ, కామర్స్ మూల్యాంకనం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఇటీవల నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి బోటనీ, జువాలజీ, కామర్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ఈ నెల 28 నుంచి ప్రారంభించాల్సి ఉండగా ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 27 నుంచే ప్రారంభించనున్నట్లు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కన్వీనర్ బీ.ప్రభాకర రావు ఒక ప్రకటనలో తెలిపారు. మూల్యాంకన శిబిరం స్థానిక కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభమవుతుందన్నారు. జిల్లాలోని ప్రతి కళాశాల నుంచి బోటనీ, జువాలజీ, కామర్స్ సబ్జెక్టుల ఎగ్జామినర్లను ప్రిన్సిపాల్స్ తప్పనిసరిగా హాజరయ్యేలా రిలీవ్ చేయాలని ఆదేశించారు. ఎగ్జామినర్లు బుధవారం ఉదయం 10 గంటలకు ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రిపోర్ట్ చేయాలని సూచించారు. బోటనీ, జువాలజీ, కామర్స్ సబ్జెక్టులకు స్క్రూటినైజర్లు ఈ నెల 28న రిపోర్ట్ చేయాలని సూచించారు. రిపోర్ట్ చేయకపోతే రోజుకు రూ. 1000 చొప్పున జరిమానాగా విధించాలని బోర్డు కార్యదర్శి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.



క్లుప్తంగా

టీడీపీ ఎంపీగా అవకాశం ఇస్తామని మోసం చేశారు

గోరుముచ్చు గోపాల్ యాదవ్

అమరావతి: టీడీపీ ఏలూరు పార్లమెంట్ ఇన్‌చార్జి గోరుముచ్చు గోపాల్ యాదవ్ మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈయన బీసీలోని యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు. ఈ సందర్భంగా గోపాల్ యాదవ్ మాట్లాడుతూ.. సీఎం జగన్ బీసీలకు పెద్దపీట వేస్తున్నారు, రాష్ట్రంలోని 11 ఎంపీ స్థానాలను, 48 ఎమ్మెల్యే స్థానాలను బీసీలకు కేటాయించారన్నారు. జనరల్ స్థానాలను కూడా చాలా వరకు సీఎం జగన్ బీసీలకు కేటాయించారని, అయితే చంద్రబాబు బీసీలను ప్రతి ఎన్నికల్లో ఓటు బ్యాంకుగా వాడుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత తీరని ద్రోహం చేశారన్నారు. తనకు టీడీపీలో అన్యాయం జరిగిందని, జయహో బీసీ అని చెబుతూ టీడీపీ బీసీలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. బీసీ డిక్లరేషన్ ద్వారా న్యాయం చేస్తారని భావిస్తే అలాంటిది ఏమీ చేయలేదని, ఏలూరు నుంచి టీడీపీ ఎంపీగా నాకు అవకాశం ఇస్తామని జిల్లా అంతా తిప్పారని మండిపడ్డారు. టీడీపీలో బీసీలకు అన్యాయం జరిగేందుకు కారణం యనమల రామకృష్ణుడు అని ఆరోపించారు. తనకు టికెట్ టికెట్ రాకపోవడానికి ప్రధాన కారణం కూడా యనమల రామకృష్ణుడే అని అన్నారు. తాను స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలో చేరానని, ఎలాంటి పదవులు ఆశించలేదని అన్నారు.

ట్యాంకు పైనుంచి పడి కార్మికుడి మృతి

పెదవేగి: కొప్పులవారిగూడెంలో నిర్మాణంలో ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకు పై ుంచి పడి కార్మికుడు మృతి చెందాడు. వీఆర్వో సత్యనారాయణ ఫిర్యాదు మేరకు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ కేసు నమోదు చేశారు. కొప్పులవారిగూడెంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టగా పెదపాడు మండలం ఏపూరుకి చెందిన తోట శ్రీను నిర్మాణ పనులకు వస్తున్నాడు. ఈ క్రమంలో ఓవర్‌హెడ్ ట్యాంకు పైభాగంలో మంగళవారం సెంట్రింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు.

టీడీపీ ప్రచారంలో పాల్గొన్న ఉపాధ్యాయుడి సస్పెన్షన్

ఏలూరు (ఆర్ఆర్‌పేట)/చింతలపూడి: టీడీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉపాధ్యాయుడిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఏలూరు డీఈఓ ఎస్.అబ్రహం మంగళవారం ఉత్తర్వులిచ్చారు. భట్టువారిగూడెంలో జరిగిన టీడీపీ ప్రచార కార్యక్రమంలో కంచనగూడెం మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్పెషల్ గ్రేడ్ టీచర్ కపిలవాయి చెంచెం రాజు బహిరంగంగా పాల్గొన్నట్లు ఫిర్యాదులందాయి. ఇది వాస్తవమని తేలడంతో అతడిని విధుల నుంచి తొలగించారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

ఎస్పీ దాసరి మేరీ ప్రశాంతి

నూజివీడు: సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకులా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని ఏలూరు జిల్లా ఎస్పీ దాసరి మేరీ ప్రశాంతి అన్నారు. నూజివీడు రూరల్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఎస్పీ విలేకర్లతో మాట్లాడుతూ నగదు, మద్యం, సారా, ఎన్‌డీపీఎల్ రవాణాను నివారించేందుకు ఇప్పటికే ఎనిమిది అంతరాష్ట్ర చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఏలూరు జిల్లాకు తెలంగాణ రాష్ట్రం సరిహద్దుగా ఉన్నందున ఆ రాష్ట్రం నుంచి మద్యం రవాణా కాకుండా చెక్‌పోస్టులలో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. పోలీసులతో పాటు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు, సిబ్బంది నిరంతరం వాహనాలను తనిఖీ చేస్తున్నారన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపైన కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఓటు వేసేందుకు గాను స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించేందుకు ఇప్పటికే కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామన్నారు. చాట్రాయి, చింతలపూడి, టి.నరసాపురం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, అంతరాష్ట్ర చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. అంతేగాకుండా అవసరం మేరకు అంతర్‌జిల్లా చెక్‌పోస్టులను సైతం ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నామన్నారు. ఎవరైనా రూ.50 వేలకు మించి నగదును తీసుకెళుతుంటే అందుకు తగిన ఆధారాలను కలిగి ఉండాలని, లేనిపక్షంలో నగదును స్వాధీనం చేసుకుంటున్నామన్నారు. ఆధారాలు చూపించినట్లయితే నగదు తిరిగి అందజేస్తామన్నారు. వాహనాలు తనిఖీలకు పోలీసులకు సహకరించాలన్నారు. డిసెంబర్ నుంచి ఇప్పటివరకు చేసిన తనిఖీల్లో రూ.97 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎస్పీతో పాటు నూజివీడు డీఎస్పీ జీ లక్ష్మయ్య ఉన్నారు.



నూజివీడులో విలేకరులతో మాట్లాడుతున్న ఎస్పీ దాసరి మేరీ ప్రశాంతి

ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక నిఘా

చింతలపూడి: ఎన్నికల నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని జిల్లా అదనపు ఎస్పీ జి.స్వరూపరాణి అన్నారు. మండలంలోని అల్లిపల్లి, లింగాయగూడెం చెక్‌పోస్టులను ఆమె మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు రాష్ట్ర సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. ఈ చెక్‌పోస్టుల ద్వారా రాష్ట్రంలోకి మద్యం, గంజాయి రవాణా కాకుండా ఎస్ఈబీతో పాటు సాయుధ దళాలతో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని చింతలపూడి మండలం అల్లిపల్లి, గురుభట్లగూడెం, టి.నరసాపురం, జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం, వేలేరుపాడు మండలం మేడిపల్లి, కుకునూరు మండలం శ్రీధరవేలేరు, చాట్రాయి మండలం పార్వతీపురం, కృష్ణారావుపాలెంలలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాగా వాహన తనిఖీలు అనంతరం చెక్‌పోస్టు సిబ్బందికి ఆమె పలు సూచనలు చేశారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బం



లింగాయగూడెం చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేస్తున్న అదనపు ఎస్పీ జి.స్వరూపరాణి

మద్యం రవాణా కట్టడికి ఉమ్మడి దాడులు

ఏపీ, తెలంగాణ
ఎస్ఈబీ, ఎక్సైజ్ అధికారుల నిర్ణయం

నూజివీడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం, సారా అక్రమ రవాణా నిరోధించడానికి సంయుక్తంగా చర్యలు చేపట్టాలని ఏపీ సెబ్ అధికారులు, తెలంగాణ ఎక్సైజ్ అధికారులు నిర్ణయించారు. నూజివీడు నియోజకవర్గంలోని చాట్రాయి మండలానికి సరిహద్దుగా ఏడు కిలోమీటర్ల మేర తెలంగాణ రాష్ట్రం సరిహద్దు ఉన్న నేపథ్యంలో మద్యం అక్రమ రవాణాను నిరోధించేందుకు గాను ఏలూరు జిల్లా ఎస్ఈబీ అధికారులు, ఖమ్మం జిల్లా ఎక్సైజ్ అధికారులు కలిసి సంయుక్తగా మంగళవారం నూజివీడులో సమావేశమయ్యారు. ఏలూరు జిల్లా ఎస్ఈబీ అధికారి నక్కా సూర్యచంద్రరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ కె.రామకృష్ణ, ఖమ్మం డీపీఈవో జీ నాగేంద్రరెడ్డి, ఖమ్మం జిల్లా ఏఈఎస్ వీ వేణుగోపాలరెడ్డి, సత్తుపల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సీ ప్రవీణ్ కుమార్‌రెడ్డి సంయుక్త సమావేశంలో పాల్గొని పలు అంశాలపై చర్చించారు. దీనిలో భాగంగా మద్యం అక్రమ తరలింపు నిరోధానికి వారానికొకసారి రెండు జిల్లాల అధికారులు కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలని నిర్ణయించారు. అంతేగాకుండా చాట్రాయి మండలంలోని సరిహద్దు చెక్‌పోస్టులైన కృష్ణారావుపాలెం, పర్వతాపురం చెక్‌పోస్టుల వద్ద నిరంతరం గస్తీని, తనిఖీని ముమ్మరం చేయాలని నిర్ణయించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఎవరైనా మద్యం తరలిస్తుంటే సమాచారాన్ని వెంటనే ఎస్ఈబీ అధికారులకు తెలియజేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నూజివీడు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, ఎస్ఐ కుమార్ పాల్గొన్నారు.



నూజివీడు సమావేశంలో ఏలూరు జిల్లా సెబ్, ఖమ్మం జిల్లా ఎక్సైజ్ అధికారులు

బైక్ దొంగలు ఇద్దరి అరెస్టు

చాట్రాయి: బైక్‌లను దొంగిలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై స్వామి మంగళవారం చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన మానికల ఏసుబాబు 8 బైక్‌లు, చాట్రాయి మండలం కోటపాడు గ్రామానికి చెందిన చేవూరి ఆదినారాయణ 8 బైక్‌లు చోరీ చేశారన్నారు. మంగళవారం నిందితులను అరెస్టు చేసి, కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మద్యం సీసాల ధ్వంసం

నూజివీడు: పట్టణంలోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో ఫిబ్రవరిలో నిర్వహించిన దాడుల్లో పట్టుబడిన తెలంగాణ మద్యం, ఆంధ్రా మద్యం సీసాలను సెబ్ స్టేషన్‌లో మంగళవారం ధ్వంసం చేశారు. ఏలూరు సెబ్ సూపరింటెండెంట్ కె.రామకృష్ణ సమక్షంలో 183 లీటర్ల సారా, 376 లీటర్ల డ్యూటీ పెయిడ్ లిక్కర్, 196 లీటర్ల ఎన్‌డీపీఎల్ మద్యంను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ సారా, మద్యంలను కలిగి ఉన్నా, రవాణా చేస్తున్నా, విక్రయిస్తున్నా 94409 02462 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఇన్‌స్పెక్టర్ పీ వెంకటరమణ, ఎస్ఐ ఎంవీవీబీకుమార్ పాల్గొన్నారు.

ముగిసిన లక్ష్మీనృసింహుని బ్రహ్మోత్సవాలు

కైకలూరు: వరహాపట్నంలో శ్రీభూసమేత శ్రీలక్ష్మీ నృసింహస్వామి 122వ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. చివరిరోజు ఉదయం స్వామివారికి సహస్రనామార్చన, గ్రామ బలిహరణ, వసంతోత్సవం, అవభృదోత్సవం, చక్రస్నానం నిర్వహించారు. అనంతరం 1500 మందికి అన్నసమారాధన చేశారు. సాయంత్రం స్వామివారికి అష్టోత్తర శతనామ పూజ, మౌనబలి, ధ్వజ అవరోహణ, ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీపుష్పయాగం, చోరసంవాదం తదితర పూజలు చేశారు. వంశపారంపర్య ధర్మకర్తలు కామినేని పట్టాభిరామయ్య పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.2.58 లక్షల నగదు పట్టివేత

ఉంగుటూరు: ఏలూరు జిల్లాలో ఎన్నికల అధికారులు మంగళవారం ఉంగుటూరు, బువ్వనపల్లిలో నిర్వహించిన తనిఖీల్లో రూ.2.58 లక్షల నగదు పట్టుబడింది. వివరాల్లోకి వెళితే.. జేసీ డి.లావణ్యవేణి పర్యవేక్షణలో ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఖాజావల్లీ, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివయ్య ఉంగుటూరు చెక్‌పోస్టు వద్ద నిర్వహించిన ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో రూ.53,500 నగదును పట్టుకున్నారు. అలాగే గణపవరం మండలం మోయ్యేరు వద్ద జరిపిన తనిఖీల్లో రూ.55 వేల నగదును పట్టుకున్నారు. ఎన్నికల కోడు అమలులో ఉన్నందున వాహనాలలో, ద్విచక్రవాహనాల్లో వెళ్లే వారు రూ.50 వేల కంటే ఎక్కువ నగదు వెంట తీసుకువెళ్లరాదని స్పష్టం చేశారు. ఆధారాలు లేకుండా పరిమితికి మించి నగదు తరలిస్తే స్వాధీనం చేసుకుంటామని జేసీ హెచ్చరించారు. ఇప్పటివరకు ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చిన తరువాత ఉంగుటూరు నియోజకవర్గంలో రూ.8.50 లక్షల నగదు సీజ్ చేసినట్లు ఆర్వో ఖాజావలి చెప్పారు. నియోజకవర్గంలో 8 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, నాలుగు చెక్‌పోస్టులు, నాలుగు స్టాటిక్ సర్వెలైన్స్ బృందాలు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నాయన్నారు.



ఉంగుటూరు వద్ద నగదు పట్టుకున్న దృశ్యం జాయింటు కలక్టరు పర్యవేక్షిస్తున్న దృశ్యం

బువ్వనపల్లిలో రూ.1.50 లక్షల నగదు సీజ్

నిడమర్రు: బువ్వనపల్లిలో మంగళవారం నిర్వహించిన వాహన తనిఖీల్లో ఎటువంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.1.50 లక్షల నగదును సీజ్ చేసినట్లు నిడమర్రు ఎస్సై ఆర్.శ్రీను తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ఎఫ్ఎస్‌టీ టీమ్ ఇన్‌చార్జి ఎస్‌కే హబీబ్ బాషా, డీఏఓ ఆధ్వర్యంలో వాహన తనఖీలు చేస్తుండగా బువ్వనపల్లి సత్యనారాయణపురం దుర్గమ్మ గుడివద్ద ఉంగుటూరు మండలం సీతారాంపురం నుంచి భీమవరం వైపు వెళుతున్న కారులో ఎంటువంటి పత్రాలు లేని రూ.1.50 లక్షల నగదును నడింపల్లి రాజన్‌రాజు వద్ద నుంచి స్వాధీనం చేసుకుని సీజ్ చేసి ఏలూరు ట్రెజరీకి పంపించామని ఎస్సై చెప్పారు. వాహనాల్లో నగదు. బంగారం తరలించేటప్పుడు అనుమతి తీసుకోవాలన్నారు.



నగదును సీజ్ చేస్తున్న ఎన్నికల టీమ్

చిన ఆగిరిపల్లిలో విషాదఛాయలు

ఆగిరిపల్లి: గణపవరం మండలం వీరపనేనిగూడెంలో మంగళవారం జరిగిన ఆటో ప్రమాదంలో ఆగిరిపల్లి మండలం చిన్న ఆగిరిపల్లికి చెందిన ఇద్దరు మహిళా కూలీలు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చిన్న ఆగిరిపల్లి నుంచి 23 మంది మహిళలు ఆటోలో మంగళవారం ఉదయం తెంపల్లిలో ప్రత్తి పనికి వెళుతుండగా ఎదురుగా వస్తున్న మోటార్ బైక్‌ను తప్పించబోయి ఆటో అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో చిన్నగిరిపల్లి గొల్లగూడెంకు చెందిన వీర్ల కృష్ణకుమారి (45), వీర్ల సుజాత (30) అక్కడికక్కడే మృతి చెందారు. కాగా గాయాలపాలైన మరో 21 మంది మహిళ కూలీలను అవుటుపల్లిలోని సిద్ధార్థ వైద్యశాలకు చికిత్స కోసం తరలించారు. మృతి చెందిన కృష్ణకుమారికి ఒక అమ్మాయి, అబ్బాయి ఉన్నారు. భార్యాభర్తలిద్దరూ కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. అదేవిధంగా సుజాత మృతితో ఇద్దరు మగ పిల్లలు అనాథలుగా మారారు. ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.



వీర్ల కృష్ణకుమారి (ఫైల్)



వీర్ల సుజాత (ఫైల్)

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే మేకా పరామర్శ

గన్నవరం: మండలంలోని వీరపనేనిగూడెం వద్ద మంగళవారం ఆటో బోల్తా కొట్టిన ఘటనలో మృతుల కుటుంబాలను నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్‌అప్పారావు పరామర్శించారు. ఆగిరిపల్లి మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన వీర్ల కృష్ణకుమారి, వీర్ల సుజాత ఆటో ప్రమాదంలో మృతి చెందగా, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుల బంధువుల పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో వారి రోదనలతో ఆస్పత్రి ప్రాంగణం మార్మోగింది. ఈ సంఘటన గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే మేకా వెంకటప్రతాప్‌అప్పారావు ఆస్పత్రికి చేరుకున్నారు. ఘటన వివరాలను బంధువులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. వ్యవసాయ కూలీలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధకరమన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం తప్పనిసారిగా ఆదుకుంటుందన్నారు.



మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

'సువిధ' దరఖాస్తులు వేగంగా పరిష్కరించాలి

ఏలూరు(మెట్రో): ఎన్నికల ప్రచారానికి సంబంధించి వివిధ అనుమతులకోసం సువిధ పోర్టల్‌లో అందిన దరఖాస్తులను వేగవంతంగా పరిశీలించి అనుమతులు జారీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎన్నికల నిర్వాహణకు సంబంధించి వివిధ అంశాలపై రిటర్నింగ్ అధికారులు, సంబంధిత నోడల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సువిధ పోర్టల్ ద్వారా రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థులు ఎన్నికల ప్రచారానికి సంబంధించి అనుమతి కోరుతూ చేసిన అభ్యర్ధనలను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి జాప్యం లేకుండా అనుమతులు జారీ చేయాలన్నారు. ఈ విషయంలో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, సంబంధిత అధికారుల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా నగదు, మద్యం, బహుమతులు వంటివి అక్రమ రవాణా కాకుండా నిఘా బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. సంబంధిత రిటర్నింగ్ అధికారులు కూడా తనిఖీలను పరిశీలించాలన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

కోడ్ వేళ భూపందేరాలు?

ఆగిరిపల్లి: ఎన్నికల కోడ్ అమలులో ఉన్న వేళ ఆగిరిపల్లి మండల రెవెన్యూ అధికారులు భూముల పందేరానికి తెరలేపడంతో వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆగిరిపల్లి మండలం సింగనగూడెం సాయి బాబా గుడికి ఎదురుగా నూజివీడు–విజయవాడ ప్రధాన రహదారి పక్కన ఉన్న కోట్ల రూపాయల విలువైన రోడ్డు పోరంబోకు భూమిని విలేకరుల ముసుగులో కొందరు ఆక్రమించుకోవడానికి చూస్తున్నారు. దీనికి రెవెన్యూ అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారు. ఆర్‌అండ్‌బీ రహదారికి సరిహద్దు గల భూయజమానులు ఈ ఆక్రమణలపై ఇటీవల హైకోర్టును ఆశ్రయించడంతో అధికారులకు నోటీసులు పంపారు. కోర్టు ఆదేశాలను లెక్కచేయకుండా తాజాగా భూమిని చదును చేసి, మెరక చేసి, ఆదివారం భూసర్వే నిర్వహించి ప్లాట్లుగా విడగొట్టారు. మంగళవారం పక్కా నిర్మాణాలకు ప్లాన్‌లు సిద్ధం చేసినా అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానిక ప్రజలు, నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తహసీల్దార్ మృత్యుంజయరావును వివరణ కోరగా ప్రభుత్వ భూములు ఆక్రమించే వారిపై చర్యలు తీసుకుంటామని, ఈ భూముల్లో వేసిన ప్లాన్లను తొలగిస్తామని చెప్పారు.



సింగన్నగూడెం ప్రధాన రహదారి పక్కన ఆక్రమించిన భూమి

6 నుంచి ఐఆర్‌సీటీసీ 'పుణ్యక్షేత్ర యాత్ర'

ఏలూరు (టూటౌన్): భారతీయ రైల్వే అనుబంధ సంస్థ ఐఆర్‌సీటీసీ పుణ్యక్షేత్ర యాత్ర పేరుతో భారత్ గౌరవ్ టూరిస్టు రైలును నడుపుతున్నట్లు ఐఆర్‌సీటీసీ విజయవాడ ఏరియా మేనేజర్ ఎం.రాజా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పుణ్యక్షేత్ర యాత్రలో భాగంగా పూరి, కోణార్క్, గయ, వారణాసి, అయోధ్య, ప్రయాగరాజ్ పుణ్యక్షేత్రాలను సందర్శించే అవకాశం ఉందన్నారు. ఈ యాత్ర రైలు వచ్చే నెల 6వ తేదీ ఉదయం 10 గంటలకు సికింద్రాబాద్ నుంచి ప్రారంభమై విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట మీదుగా వెళుతుందన్నారు. వచ్చే నెల 6న ప్రారంభమయ్యే ఈ టూరిస్టు రైలు 15వ తేదీ ఉదయం 10 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుందన్నారు. మొత్తం 9 రాత్రులు, 10 రోజులు యాత్ర సమయం ఉంటుందన్నారు. స్లీపర్ క్లాస్ టికెట్ రేటు 16,900, థర్డ్ ఏసీ టికెట్ ధర రూ.26,860, సెకండ్ ఏసీ టికెట్ ధర రూ.35,210గా నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎల్టీసీ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చునని చెప్పారు. పూర్తి వివరాలు, టికెట్ల కొరకు తమ వెబ్‌సైట్‌లో లేదా ఐఆర్‌సీటీసీ విజయవాడ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కొరకు ఐఆర్‌సీటీసీకి చెందిన ప్రవీణ్, సెల్ నంబర్ 92814 95848, బాలాజీ సెల్ నంబర్ 82879 32312 లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని రాజా పేర్కొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ B.A-5,500, B.Com-6k, B.Sc-10k, P.G.Arts-8k. yearly in Distance at PLNM Degree college ✆ 91774 08565/ 9642656449.M.B.A-16k,MCA-20k. Sem Admns Last Date: 25/3/24. Penalty Fee: 26th-30th March. [G-801057]

Real Estate

PROPERTY FOR SALE

■ తాడేపల్లిగూడెం నందు 19 ఎ॥, భీమవరం నందు 2700 చ॥గ॥, 640 చ॥గ॥ ఇల్లు, 5 Flats & తణుకు నందు 1445 Sft. Flat & ఏలూరు నందు 240 చ॥గ॥ ఇల్లు అతి తక్కువ ధరకు అమ్మబడును. నం॥ : 73969 98125 [V- 6434]

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 945 945 3338 [G-824393]

Wanted

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520,89197 39694. [M-1233955]


■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. 90596 63584, 95026 15217. [M-1185001]

■ VIPల ఇళ్ళ వద్దనే ఉండి పెద్దవారిని, వృద్ధులను చూసుకొనుటకు సర్టిఫైడ్ నర్సులు, కేర్ టేకర్స్ (M/F), ఆయాలు విజయవాడకి కావలెను. మంచి జీతం + వసతి + భోజనం. ✆ 91608 35559, 98850 25559 [B-709]

■ హాస్పిటల్స్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000 - 40000, ఫ్రీ రూమ్+భోజనం. HYD, Ph: 7993583999 [HA-1407]

■ ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం శ్రీరామచంద్ర విద్యాసంస్థల్లో పనిచేయుటకు టీచర్స్, లెక్చరర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఇంటర్వ్యూ తేదీలు : మార్చి 30, 31, వెన్యూ : హోటల్ మనోరమ, బందర్ రోడ్, విజయవాడ. 90636 71222, 93903 57999. [P-192906]

సినిమా వార్తల కోసం లాగ్‌ఆన్ అవ్వండి www.sakshi.com



గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : రాజమండ్రి
రికవరీ సెక్షన్, 80-31-4, సాయి శ్రీ కాంప్లెక్స్, జెఎన్ రోడ్డు, రాజమండ్రి ☎ 0883-2555609

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు ప్రకటన. [illegible] 29-04-2024న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" [illegible]

ఇ-వేలం తేదీ & సమయం: తేది. 29-04-2024, ఉ॥ 10.30 గం.లకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్ వారి ఖాతా నెం. 209272434 కు తేది: 26-04-2024. సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

కెనరా బ్యాంక్, భీమడోలు బ్రాంచ్ (6724), ఫోన్: 08829-222383, 8331011314

1. [illegible] 531127. [illegible] రూ. 12,11,178.08/- + [illegible]
రిజర్వు ధర: రూ. 4,38,000/- | ధరావత్తు సొమ్ము రూ. 44,000/-

కెనరా బ్యాంక్, చాటపర్రు బ్రాంచ్ (1330), ఫోన్: 08812-224510 / 8331015651

2. [illegible] 534201. [illegible] రూ. 17,22,195.50/- + [illegible]
రిజర్వు ధర: రూ. 18,00,000/- | ధరావత్తు సొమ్ము రూ. 1,80,000/-

3. [illegible] రూ. 35,05,371.50/- [illegible]
రిజర్వు ధర: రూ. 81,00,000/- | ధరావత్తు సొమ్ము రూ. 8,10,000/-

4. [illegible] రూ. 26,60,882/- + [illegible]
రిజర్వు ధర: రూ. [illegible] | ధరావత్తు సొమ్ము రూ. [illegible]

అమ్మకానికి సంబంధించిన [illegible] www.canarabank.com లో [illegible] "ఇ-వేలం" [illegible] కెనరా బ్యాంక్, రాజమండ్రి ప్రాంతీయ కార్యాలయం [illegible] ఫోన్: 0883-2555609, 9900312906, 9948581624.

తేది: 20-03-2024. ప్రదేశం: ప్రాంతీయ కార్యాలయం, రాజమండ్రి

సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్